# అందని ద్రాక్ష తీపి

"ఈ పెళ్ళికి నేను ఛస్తే ఒప్పుకోను. నువ్వు నా మాట కాదని ఈ ఇంటి గడప దాటి ఆ కులం, గోత్రం లేని వెధవని పెళ్ళాడితే మరుక్షణం ఈ ఇంట్లోని వాళ్ళందరూ శవాలుగా మారిపోతారు" రామనాథం గారు ఆవేశంగా అన్నారు. తన కూతురు అమాయకురాలని ఈ కాలం పిల్లల్లా ప్రేమలు, గీమలు తెలియవని తను తెచ్చిన సంబంధమే తలవంచుకుని చేసుకుంటుందని అనుకున్నాడు. కాని తన కూతురు మాళవిక కూడ ఓ అబ్బాయిని ప్రేమించిందని, అంతేకాక ఆ అబ్బాయినే పెళ్ళి చేసుకుంటుందని తనముందే ధైర్యంగా అడగటంతో ఆయన కోపం ఆపుకోలేక పోయాడు. తరతరాలుగా తన వంశంలో వస్తున్న కులం, సంప్రదాయాలు ఆయనలో జీర్ణించుకుపోయాయి. దేశానికి భావిభారత పౌరులను తయారుచేసే ఉపాధ్యాయ వృత్తి చేస్తున్నా ఆయన అభ్యుదయాన్ని ఆహ్వానించ లేకపోతున్నాడు.

"ఎందుకు చేసుకోకూడదు నాన్నా!?" ధైర్యం కూడ దీసుకుంటూ అంది మాళవిక. మళ్ళీ కూతురు ప్రశ్నించేసరికి ఆయనకు తిక్కరేగింది. లేచి కూతురు తల కుడిచేత్తో పట్టుకుని విసురుగా గోడకేసి బాదబోయాడు కానీ, అంతలో మాళవిక తల్లి అన్నపూర్ణమ్మ వచ్చి ఆపింది. లేకపోతే తల రెండు చెక్కలయ్యేదే. ఎందుకా! వాడు కులం తక్కువోడు, అంతేకాక అంటరాని వెధవ. వాడ్ని చేసుకుంటే మన వంశం, మన ఆచారం మంటగలుస్తాయి. నీ చెల్లెళ్ళ పెళ్ళవడం కూడ కష్టమే! ఈసారి అన్నపూర్ణమ్మ జవాబిచ్చింది.

చివరి వాక్యం మాళవిక మీద పనిచేసింది.

ఇదిగో మాళవిక! నువ్వు పెద్ద కూతురని అల్లారు ముద్దుగా పెంచాను. చదువులో నీకు సాటి ఎవరు కాదన్నా నిన్ను సిటీలో చదివించాను. చివరకు నువ్వు నాకిచ్చే బహుమతి ఇదా? చివరిసారిగా చెబుతున్నాను. నువ్వు తెగించి, వాడ్ని పెళ్ళిచేసుకుని వస్తే మిమ్మల్ని దీవించేందుకు మా శవాలు మన వాకిట్లో ఉంటాయి, ఇదే నా చివరిమాట" అంటూ రామనాథం గారు విసురుగా బయటికెళ్ళిపోయారు. మాళవిక దీనంగా తల్లివైపు చూసింది కనీసం తల్లిగా తనకు మద్దతు తెలుపుతుందని. కాని తల్లి కూడ కోపంగా చూసి భర్తమాటే తన మాటన్నట్లు లోపలికెళ్ళిపోయింది. పక్కనే వున్న చెల్లెళ్ళు కూడ విసురుగా వెళ్ళిపోయారు. అంటే వాళ్ళకు కూడ తను ఈ పెళ్ళి చేసుకోవడం ఇష్టం లేదన్నమాట... మనసులో అనుకుంది! అందరి కంటే చిన్నవాడు తన తమ్ముడు రవి అక్కను తండ్రి అలా కొట్టడం సహించలేకపోయాడు. వాడికి వాళ్ళ పెద్దక్క దగ్గరే చాలా చనువు. నిండా 10 ఏళ్ళయినా లేవు, విసురుగా ముందుకు వచ్చి మాళవిక చేతులు పట్టుకుని "అక్కా నువ్వు పెళ్ళిచేసుకో ఎవరొస్తారో చూస్తాను" ఆవేశంగా పోజు పెట్టిన వాడ్ని ఆప్యాయంగా దగ్గరకు తీసుకుంది. కనీసం తనపై సానుభూతైనా చూపించని తన తల్లి, చెల్లెళ్ళ కంటే వాడే నయం. మధ్యాహ్నం ఆవేశంగా వెళ్ళిపోయిన రామనాథం గారు దాదాపు చీకటి పడ్డ తరువాత ఇంటికి తిరిగివచ్చారు. ఇంట్లో ఎక్కడ అలికిడి లేదుగాని, ఇంటి వెనక వున్న బావి దగ్గర మాట్లాడుకుంటున్నట్లు శబ్దాలు వినిపిస్తున్నాయి. మాళవిక తన గదిలో మంచం మీద ముడుచుకుని కూచుంది.

"కృష్ణకోసం వీళ్ళందర్ని వదులుకోవాలా? లేక వీళ్ళందరి కోసం కృష్ణను వదులుకోవాలా?" తన తండ్రి పట్టుదల తెలుసు నిజంగా కృష్ణను పెళ్ళిచేసుకుంటే ఇంట్లో ఎవ్వరు బ్రతకరు కాదు... బతకనీయడు. చివరకు ఓ నిర్ణయానికి వచ్చినదానిలా లేచి బావి దగ్గరకు వెళ్ళి ముఖం కడుక్కుంది. రాత్రి భోజనాల దగ్గర ఎవ్వరూ మాట్లాడకుండా భోంచేశారు. భోంచేసిన తరువాత రామనాథం బయట కుర్చీలో కూర్చుని వక్కపొడి నములుతున్నారు. మాళవిక మెల్లగా లేచి తండ్రి దగ్గరకు వచ్చింది.

"నాన్నా..."

"ఉలిక్కిపడి తిరిగి చూశాడు..."

"ఏమిటి" మామూలుగానే అడిగాడు.

"నా నిర్ణయం మార్చుకున్నాను. మీ ఇష్టం మీరు చూసిన సంబంధం చేసుకుంటా, మీకంటే నాకు ఆ కృష్ణ ఎక్కువ కాదు." "నిజమా! నాకు తెలుసమ్మా నా కూతురు ఎటువంటిదో. ఈ సినిమాలు చూసి, నవలలు చదివి ఏదో ఆవేశంలో అలా అన్నావు కాని నా మాట కాదనవని నాకు తెలుసు" అంటూ లేచి కూతురి తలమీద చెయ్యేసి ఆప్యాయంగా నొక్కాడు. వెంటనే లోపికెళ్ళిపోయింది మాళవిక.

రామనాథంకు సంతోషంగా వుంది కూతురు తన మాటలకు ఎదురు తిరగనందుకు. ఇక సంబంధం చూసి తొందర్లో పెళ్ళిచెయ్యాలి అనుకుంటూ అన్నపూర్ణమ్మ కోసం కేకవేశాడు.

★ ★ ★

"హాయ్ కృష్ణ...

"ఏమిటి మాళవిక! ఏమైంది, మీ వాళ్ళు ఒప్పు కోలేదు?"

"కాదు"

"మరేమి"

"మా వాళ్ళందరిని వదిలి నిన్ను చేసుకోలేమ అభ్యుదయాన్ని ఆహ్వానిస్తాను... కాని ఆచరించలేక పోత న్నాను. మా నాన్న పట్టుదల నీకు తెలియదు కృష్ణ, మ పెళ్ళి గనుక జరిగితే మావాళ్ళు బతకరు."

"అంటే మనం పెళ్ళిచేసుకుంటే మీవాళ్ళు చస్తామ బెదిరించారు అది మామూలే మాళవికా బెదిరించడాని అలా అంటారు."

"కాదు కృష్ణ... మా నాన్న సంగతి నీకు తెలియదు నిన్ను చేసుకుని నేను సుఖంగా ఉండగలను కాని తరువా మా ఇంట్లో జరిగే పరిణామాలు నేను ఊహించలేను."

"అయితే ఇప్పుడేమి చేద్దామంటావు?"

"మన పెళ్ళి జరుగదు"

"వ్వా... ట్......"

"ఇద్దరి మధ్య కొద్దిసేపు మౌనం" అపుడు కృష్ణ దీని వారి పరిష్కారం ఇదొక్కటే అనిపిస్తుంది. నన్ను మరిచిపోవ డం నీకు కష్టమే, అలానే నాక్కూడ... కాని ఒప్పుడు జీవితంలో కొందరి కోసం కొన్ని బాధలు పడవల వస్తుంది." ముఖ్యంగా తల్లిదండ్రుల కోసం తోడబుట్టి వాళ్ళకోసం" కళ్ళలో నుండి దుఃఖం పొంగుకొస్తున్నా బిగపట్టి మామూలుగా అంది.

"మాళవిక" నువ్వు ఆలోచించి అంటున్నావా ఆవేశంలో అంటున్నావో నాకర్థం కావటం లేదు. కాని నిన్ను మరిచిపోవడం నావల్లకాదు!! కృష్ణ కళ్ళలో ఏదో తెలియ పిరికితనం, గుండెల్లో భయం ఈ మాటలు నిజమని.

"కాదనకు కృష్ణ, నీ నిష్కళంకమైన ప్రేమ, అభిమాన నాకు తెలుసు కాని నా పరిస్థితిని అర్థం చేసుకో" ప్రేమికులు పిరికివాళ్ళు కాదంటారు కాని నేను అయ్యాను అందుకే ను ఎడబాటు.

"అసలు మీ ఇంట్లో ఏం జరిగిందో చెప్పు మాళవికా!? జరిగిందంతా వివరంగా చెప్పింది."

"మాళవికా నువ్వు భయపడుతున్నావేమో?"

"లేదు ఆలోచించే ఈ నిర్ణయానికి వచ్చా!!"


"సరే మాళవిక నీ మాటలకు ఎప్పుడూ గౌరవం ఇస్తాను. నీ మాట నీవాడు నేను కాదన్లేదు. నీ కోసం నేను నాకున్న అలవాట్లు కూడ మానుకున్నాను. కాని ఈ రోజే నీ జీవితంలో నన్ను వద్దంటున్నావు సరే, నీ పరిస్థితి నాకు తెలుసు కాని ఎప్పుడయినా నీ మనసు మార్చుకుంటే మాత్రం నన్ను మర్చిపోకు."

"కృష్ణ! అంటూ మీదపడింది దుఃఖం ఒక్కసారిగా పెల్లుబికింది."

కృష్ణ కళ్ళలో కూడ దుఃఖం తన్నుకొస్తుంది.

చిన్నికలలు కన్నాం, కాలేజిలో అనుకోకుండా పరిచయమై ప్రేమగా మారింది. తన కులం, అంతస్తు తక్కువని చెప్పినా కూడా, నేను ప్రేమిస్తుంది నిన్ను నీ ఆస్తిని కాదు నీ కులాన్ని కాదు అందుకే మన పెళ్ళి తప్పక జరుగుతుందని అంటూ

శ్రీమతి కాంచనపల్లి విజయలక్ష్మి



కమ్ సీరియస్ స్టార్ట్ ఇమ్మిడియట్లీ...

మాళవిక.

ధైర్యంగా చెప్పిన మాళవికేనా?

"మాళవికా డోంట్ వర్రీ
నీ నిర్ణయాన్ని గౌరవిస్తాను
మనం మొదటిసారి కలుసుకుంది
ఇక్కడే విడిపోతుంది కూడ
ఇక్కడే. మాళవిక ప్రక్కను తిరిగి
కళ్ళు తుడుచుకుంది. అయినా కళ్ళలో
నీళ్ళొస్తున్నాయి.

"బరువైన కళ్ళతో నే వె... ళ్తా... ను" అంటూ చివరిసారిగా చూసి వెళ్ళిపోయింది. కనుమరుగైపోయేవరకూ మాళవికను చూస్తూ అక్కడే కూచున్నాడు కృష్ణ ఇది నిజమా కల! కలైతే ఎంత బావుండు.

కలలన్ని కూలిపోయ్యాయి. తీపి ఊహాలు చేదయ్యాయి గుండెలో ఏదో తెలియని బాధ. "కృష్ణ నువ్వే పిరికివాడివి ఎవరో అన్నట్టనిపించింది. చెళ్ళున చెంప మీద కొట్టినట్లు.

"నో... నే కాదు నాకు కావలసింది, నా ప్రియురాలి సుఖం ఆమెను బలవంతంగా జీవితంలోకి ఆహ్వానించలేను, ఆమె ఎక్కడ ఉన్నా సంతోషంగా ఉండాలి, ఐ వాంట్ మాళవిక."

నో... ఐ వాంట్... మాళ (సుఖం).

రామనాథం గారు కూతురు తన నిర్ణయం మళ్ళీ మార్చుకుంటుంది కాబోలు అనుకుని తొందరగానే సంబంధం చూసి పెళ్ళిచేసాడు. కృష్ణ కూడ వచ్చి మనస్ఫూర్తిగా దీవించాడు. ఆనందంగా కూతుర్ని అత్తవారింటికి పంపించాడు. దాదాపు నెలరోజుల తరువాత స్కూలుకి రామనాథం పేరిట టెలిగ్రాం వచ్చింది. ఆత్రంగా విప్పాడు అందులో......

చదివి అలానే కుర్చీలో కూర్చుండిపోయాడు, తన అల్లునికేమయింది.

సీరియస్‌గా వుంటేనేగా టెలిగ్రాం ఇచ్చేది. ఐదు నిమిషాల తరువాత తేరుకుని ఇంటికి వచ్చి విషయం చెప్పి కంగారు పడవద్దని బయలుదేరెళ్ళాడు.

కాని అప్పటికే అయిపోయింది. కూతురి అత్తగారిల్లంతా నిశ్శబ్దంగా వుంది. రామనాథం విషయం తెలుసుకున్నాడు. నిన్న ఆఫీస్ నుండి స్కూటర్ మీద ఇంటికి వస్తుంటే లారీ గుద్దేసిందంటా. తలకు బలమైన గాయాలు తగిలి రాత్రేపోయాడు. ఈ వార్త విని తట్టుకునే సరికి చాలసేపు పట్టింది. తేరుకుని తన కూతురు ఎక్కడుందా అని వెతకసాగాడు. ఇంటి వెనుక ప్రహరీగోడకు దూరంగా ముడుచుకుని కూచుంది. కళ్ళు ఏడ్చిఏడ్చి ఉబ్బాయి. కళ్ళలో విషాదఛాయలు అలుముకున్నాయి. తండ్రిని చూస్తూనే దుఃఖం పొంగుకొచ్చింది.

నాన్నా! చూసావా నా జీవితం నాశనం అయింది అంటూ తండ్రి భుజం మీద వాలిపోయింది. మాళవిక అత్త వచ్చి ఈ మహాతల్లి మా ఇంట్లో కాలుపెట్టిందో లేదో అప్పుడే నా కొడుకును పొట్టన పెట్టుకుంది. ఒక్క క్షణం కూడ ఇక్కడ వుండకూడదు, నీ కూతుర్ని తీసుకొని వెళ్ళిపో అని రామనాథంతో అంది. కూతుర్ని ఇంటికి తీసుకొని వచ్చాడు. మాళవికను తల్లిని చూడగానే బోరుమని వాటేసుకుంది. మాళవిక కళ్ళల్లోకి చూడలేకపోయాడు.

తను చేయబట్టే కదా దాని బ్రతుకు ఇలా అయింది. అదే కృష్ణను చేసుకుంటే దాని జీవితం సవ్యంగా వుండేది అని బాధపడసాగాడు. మాళవిక వచ్చిన రోజే సాయంత్రం కృష్ణ చూడడానికి వచ్చాడు. ఇంట్లో వాళ్ళందరు అతన్ని చూసి చూడనట్లు వున్నారు. రవి మీ అక్కయ్య ఎక్కడున్నది అని అడిగాడు కృష్ణ. రవి చూపిస్తానండి అంటూ ఇంటి వెనుక బావిదగ్గర కూర్చున్న అక్కను చూపించాడు. మాళవికను ఆ స్థితిలో చూడగానే కృష్ణ భరించలేకపోయాడు. ఎంతో అల్లరిగా వుండే ఆ కళ్ళు ఎర్రగా ఉబ్బి ఉన్నాయి. మాళవికా అని పిలిచాడు. ఆ పిలుపు విని ఉలిక్కిపడి ఇటు తిరిగింది. ఎలా జరిగింది మాళవిక అన్నాడు. నన్ను ఏమి అడుగవద్దు, నాతో ఏమీ ఎవ్వరూ మాట్లాడకూడదు. ఇక్కడి నుండి వెళ్ళిపో అంటూ ఏడవడం మొదలుపెట్టింది. కృష్ణ ఏమి చెయ్యాలో తెలియక వెనుకకు తిరిగివచ్చాడు. రోజులు భారంగా గడుస్తున్నాయి. మాళవికలో మార్పురాలేదు. ఎప్పుడు చూసినా ఏదో ఆలోచించడం, ఎవరితోటి మాట్లాడటం లేదు. అన్నం పెట్టే రెండు మూడు సార్లు పిలిస్తే వస్తుంది. ఎంతో హుషారుగా ఉండే కూతురు ఇలా ఉండేసరికి తల్లికి తండ్రికి బాధగా ఉండేది.

మాళవిక ఫోటో పట్టుకుని నిన్ను ఇప్పటికే పెళ్ళిచేసుకుందాము కాని అది నీ చేతిలో వుంది. అనుకుంటూ ఫోటోని ముద్దుపెట్టుకున్నాడు. తలుపు మీద టకటక అని శబ్దం కావటంతో ఫోటో దిండుకింద పెట్టి లేచి తలుపుతీసాడు. ఎదురుగా ఉన్న రామనాథాన్ని చూసి ఆశ్చర్యపోయాడు. మీరు అంటూ దారి ఇచ్చాడు కృష్ణ. రామనాథం లోపలికి

వచ్చి కూర్చున్నాడు. ఇద్దరి మధ్య కొద్దిసేపు మౌనం. కృష్ణ నువ్వు నాకు ఒక సహాయం చేయాలి బాబు అంటూ చేతులు పట్టుకున్నాడు రామనాథం. చెప్పండి అన్నాడు కృష్ణ.

నువ్వు మాళవికను చూసేవుంటావు అది ఎప్పుడూ బాధపడుతూంది. మేము చూడలేకపోతున్నాం. మా ఆచారం వలన మీ ఇద్దరి జీవితాలు నాశనం చేసాను... అంటూ మళ్ళీ దాని జీవితం బాగుచెయ్యాలి. మాళవికను పెళ్ళిచేసుకో అని కన్నీళ్ళు పెట్టుకున్నాడు. నేను మాళవికను పెళ్ళిచేసుకోవడానికి ఏమీ అభ్యంతరం లేదు నాకు సంతోషమే నా మాళవిక నాకు కావాలి అన్నాడు కృష్ణ. అంత తొందరగా ఒప్పుకుంటాడు అని ఊహించని రామనాథం కళ్ళు చెమర్చాయి.

'కాని మాళవిక ఒప్పుకుంటుందో లేదో అన్నాడు కృష్ణ"

ఈ రోజే దానితో మాట్లాడి చెప్తాను అను కుంటూ నేను వెళ్తాను కృష్ణ అని వెళ్ళినాడు. రాత్రి అందరి భోజనాలు అయ్యాయి. మాళవిక బయట వెల్లగా వుంది రామ్మా అంటూ కూతుర్ని ఇంటి వెనకాల వేసివున్న మంచం మీద కూర్చుంటూ కూర్చోమ్మా అన్నాడు. మాళవిక కూర్చుంది. వంటిల్లు సర్ది తను కూడ వచ్చి కూర్చుంది అన్నపూర్ణమ్మ. మాళవిక ఎన్నిరోజులు ఇలా వుంటావు నిన్ను కృష్ణ చేసుకుంటానని ఇష్టపడుతున్నాడు అన్నాడు ... అంటే చివ్వున లేచి నిల్చుంది. అంటే నాకు పెళ్ళి చేస్తారా. ఇప్పుడు కృష్ణను పెళ్ళిచేసుకుంటాను అంటే, మన ఆచారం ఏమికావాలి అన్నారు. ఇప్పుడు రెండో పెళ్ళి అదే కృష్ణతో చేస్తామంటున్నావు ఇప్పటి మన ఆచారం ఏమి కాదా నాన్న మీకు భారమైతే చెప్పండి ఏదన్నా ఉద్యోగం చూసుకుని బ్రతుకుతా అని అంది. రామనాథం ఎంత చెప్పిన వినిపించుకోలేదు. అదికాదమ్మా ఎన్నిరోజులు ఒంటరిగా ఉంటావు. మేము ఎన్నిరోజుల ఉండగలము. నేస్తే నువ్వు సుఖంగా ఉంటే గదా మేము కూడా సంతోషంగా ఉంటాం చెప్పు అంది అన్నపూర్ణమ్మ.

ఎంత చెప్పినా వినకుండా వచ్చి పడుకుంది.

రాత్రి పదకొండు గంటలయింది. అయినా నిద్దుర పట్టలేదు. మాళవిక ఆలోచించడం మొదలుపెట్టింది. అమ్మా, నాన్నవాళ్ళు చెప్పింది నిజమే కావచ్చు. వాళ్ళుమాత్రం ఎన్నిరోజులు చూడగలరు. కృష్ణ కూడ ఒప్పుకున్నాడు కాని మళ్ళీ స్త్రీకి ఒక్కసారే పెళ్ళి మళ్ళీ పెళ్ళేమిటి. అయినా నేను ప్రేమించింది కృష్ణను. నా కృష్ణ ఒప్పుకున్నాక ఎవ్వరు ఏమి అనుకున్నా నాకు అనవసరం. ఒక నిర్ణయానికి వచ్చినదానిలా రేపు నా నిర్ణయం చెప్పాలి అనుకుంటూ కళ్ళుమూసుకుంది.

నాన్నా! అని పిలిచింది మాళవిక, ఏమ్మా అన్నాడు రామనాథం.

నేను కృష్ణను చేసుకుంటాను తన నిర్ణయం తెలిపింది. అయితే కృష్ణకు చెప్పవస్తా అంటూ హడావిడిగా వెళుతున్న తండ్రిని చూసి తల్లిదగ్గరకు చేరింది. మాళవికా అని తండ్రి పిలిస్తే బయటకు వచ్చిన మాళవిక తండ్రి పక్కన తననే చూస్తున్న కృష్ణను చూసి సిగ్గుపడింది. పెళ్ళిపందిట్లో తన అర్ధాంగిగా స్వీకరించాడు కృష్ణ. తొలిరాత్రి మాళవిక కోసం ఎదురుచూస్తూ కూర్చున్నాడు కృష్ణ. మాళవిక పాల గ్లాసుతో వచ్చి నిల్చుంది? కృష్ణ దగ్గరకు వెళ్ళి నా మాళవిక ఇప్పటినుండి మనకు మంచి రోజులు వచ్చాయి అంటూ దగ్గరకు తీసుకున్నాడు.

## కిమీ తోవలో జూహి

ఫోటోగ్రాఫర్‌ని ప్రేమించి పెళ్ళిచేసుకున్న కిమీకట్కార్ మార్గంలో పోతోందట జూహీ చావ్లా. ఒకనాటి తన క్లాస్‌మేట్, ఇప్పటి ప్రముఖ ఫోటోగ్రాఫర్ అయిన ఆమె ఫ్రెండ్‌తో జూహీచావ్లా నిదానంగా నిఖార్సుగా ప్రేమాయణం సాగిస్తోందట. ఈ ప్రణయం పెళ్ళి వరకూ వెళ్తుందా? అన్నదే అందరి అనుమానం.





## పబ్లిసిటీ ప్రత్యేకత

'పరిందా' చిత్రాన్ని నిర్మించిన విధువినోద్ చోప్రా 'ఏ లవ్ స్టోరీ' పేరిట మరో చిత్రం తీస్తున్నాడు. అనిల్‌కపూర్— మాధురీదీక్షిత్— మనీషాకొయిరాలా, అశ్వనీభావే, అనూఅగర్వాల్ నటిస్తున్న ఈ చిత్రం తొలిప్రకటనే సంచలనాత్మకంగా ప్రత్యేకంగా ఉండి ఆకట్టుకుంది.

## కెమెరా భయం

'ఫౌజీ', 'సర్కస్' సీరియల్స్‌లో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఫారుక్‌ఖాన్ ఇప్పుడు సినిమా నటుడయ్యాడు. ప్రస్తుతం రెండు సినిమాల్లో చేస్తున్న ఈ ఖాన్‌కి కెమెరా అంటే ఇప్పటికీ ఎంతో భయమట. దివ్యభారతిని పట్టుకునే ఓ షాట్‌లో ఆమెకన్నా ఇతడే ఎక్కువ బిడియపడిపోయాడట.



